ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ ఫిబ్రవరి 17-వ తేదీ, ఆదివారము

అమెరికనులు స్నేహపాత్రులు; డబ్బు న్నవాళ్ళు కూడా; 1949 లెక్కలను బట్టి మనిషికి సగటు ఆదాయం 1,658 డాలర్లు (రు 7000 పైచిలుకు) వుంది. ఇంకా యెక్కువ శ్రీమంతులు కావటానికి తగిన అవకాశాలు కూడా వున్నయ్—సహజ సంపదలు న్నయ్, కార్మికులువుంది, సాంకేతిక విద్యా నిపుణులున్నారు. రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యాలను అనుభవిస్తూ, వ్యక్తిగత వ్యాపార స్వాతంత్ర్యానికి అవకాశమున్న ప్రజాస్వామిక విధానాన్ని ఏర్పాటుచేసుకుని, అంతర్జాతీయ సంఘటనలకన్నిటికీ దూరంగా నిలచి తటస్థులై వుంటూ దేశాన్ని అభివృద్ధికి తెచ్చుకోగలిగారు.

1945 తరవాత, అమెరికనులు, తాము స్వతంత్రులుగా బ్రతుకుతూ, తమ ప్రత్యేక జీవిత విధానాన్ని నిరాటంకంగా పెంపొందించుకోగలమనే ధీమాతో వుండేవారు. కాని అనంతరం జరిగిన అంతర్జాతీయ సంఘటనలవల్ల వారి మనోధైర్యం కొంతకుదుపుతిన్నది. ఈధియ మే, కమ్యూనిజాన్ని ప్రతిఘటించటమేవికి కౌశలంగా పరిణమించిన అమెరికా విదేశాంగ విధానానికంతకూ మూలశక్తిగావుండి నడిపిస్తోంది, ఇది అనేకరూపాలలో ద్యోతమౌతూవుంది:- (1) పునరాయుధారణ, (2) పౌరరక్షణ శాఖను అత్యంత బలసంపన్నం చెయ్యటం. (3) ఉత్తర అట్లాంటికు జమంబడికి, (4) పనపక్ జమంబడికి. (5) విదేశ ఆర్థిక, ఆయుధ సహాయ కార్యక్రమం. ఇత్యాదయః: ఇది అమెరికా పరిస్థితి.

భారతదేశపు పరిస్థితి దానికి కొంత భిన్నంగావుంది. దేశవిభజన కారణంగా, దేశాన్ని అనేక ప్రమాదకరమైన చిక్కులు అలుముకున్నయ్. ఇవి మూలికంగా ఏర్పడిన ఈ ప్రజాస్వామికానికి గల రాజకీయ పక్షాయేవిటో

మన విదేశాంగవిధానం

శ్రీ ఎ. అప్పాదొరై

పట్టి మూగాయటంలో సందేహం లేదు. ఈ పరీక్షనుంచి భారత ప్రభుత్వము యెంతో విజయవంతంగా బయటికి రాగలగటం అభినందనీయ మైన విషయం. భిన్నాభిన్నంగా దేశాన్ని సమైక్యం చేయగలిగారు. శాంతిభద్రతలకు భంగంరాకుండా పరిరక్షించుకుంటూ రాగలిగారు. సాంఘిక రంగంలో కూడా కొంతస్థాయిని సాధించగలిగారు.

ఆర్థిక సమస్య

ఇప్పుడు భారతదేశాన్ని వేధించుతున్న యీ ఆర్థిక సమస్య ఈనాడు మాత్రంగా పుట్టుకొచ్చింది గాదు. అనేకశతాబ్దాల ఉపేక్షకు ఫలితంగా మనకు సంక్రమించిన దురదృష్టం. జనాభా పెరుగుదల ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. ఉత్పత్తులను అభివృద్ధి చేయడమెలా? జాతీయాదాయాన్ని పెంపొందించేయడమెలా? ప్రజల జీవన స్థాయిని ఎలా పెంచాలి? జాతీయాదాయం ప్రజాబాహుళ్యాని కంతటికీ సమానంగా పంపకం జరిగేలాగు అనుసరించే దగ్గ విధానమేమిటి? ఇవి ప్రధానమైనప్రశ్నలు. క్రొత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న ఈ ప్రజలలో, వెంటనే తమ చిక్కులన్నీ తీరిపోవాలనే తొందర కనుపించుతోంది. మరింత తిండీ, మరింత గుడ్డా, తలదాచుకునే యిరుకు యిలే స్వాతంత్ర్యమంటే ప్రజల అభిప్రాయం.

రష్యా అనుసరించిన హింసావిధానాన్ని ఆమోదించక పోయినా, ఒక్క తరంలో రష్యాసాధించిన ఆర్థికాభివృద్ధిని చూచి, ఒక్క భారతీయులే కాక యావదాసియా ప్రజలూవిస్తుపోతున్నారు. హింసా విధానంతో నిమిత్తం లేకుండా, అలాంటి ఆర్థికాభివృద్ధి తమకు కూడా కావాలని వాంఛించుతున్నారు. భారతి ప్రజలకు గల ఈ మహాభిలాషే భారతి రాజ్యాంగ చట్టం స్పష్టీకరించుతున్నది. ఆర్థిక రాజకీయ బానిసత్వాలకు లోనుగాకుండా, హింసావిధానాన్ని అనుసరించకుండా ఆర్థికాభివృద్ధిని సాధించాలి — ఇది భారత దేశపు పరిమాళయం.

ఈ దృష్టితో పరిశీలన చేయగలిగితే భారతదేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానం యొక్క లక్ష్యమేవిటో స్పష్టంగా బోధపడుతుంది.

ఈ స్థితిలో భారతి దేశం యే యుద్ధంలోనూ చిక్కుబడే పరిస్థితిలేస్తే సర్వనాశనం తప్ప మరో ఆశ లేదు. అందుచేత, శాంతి కావాలని కోరుతున్నది. ముఖ్యంగా ప్రాచ్య దేశాలలో ఎలాంటి అలజడీ కలగకూడదని వాంఛించుతున్నది. ఇటు రష్యా కూటమిలోగాని, అటు అమెరికా కూటమిలోగాని చేరిపోకుండా వుండటానికికూడా ఇదికారణం. ఏ కూటమిలో చేరినా ఉభయుల మధ్యా యుద్ధం తటస్థించినగానే, తనకు యిష్టం లేకపోయినా రణరంగంలోకి యీడ్వబడినవలసి వస్తుందని భారతి దేశానికి తెలుసు.

భారతి ప్రభుత్వం గాని, ప్రజలు గాని ఒకే కృతనిశ్చయంతో వున్నారు: శాంతిని సాధించి తీరాలి; ఒక్క తరం వరకైనా శాంతి లేకపోతే భారతి దేశం నిలువ త్రొక్కుకోలేదు. శాంతి లభించినట్లయితే, భారతదేశం, తనకున్న సాపేక్షాశాలేవిటో, తనకున్న సహజ సంపదలేవిటో, వాటిని అభివృద్ధికి తెచ్చుకుని ప్రజల జీవనస్థాయినే పైకితెచ్చుకో గలుగుతుంది. ఈ సుదినంకోసం నూతనంగా స్వాతంత్ర్యాన్ని పొంది, తమకష్టాలు తీరుతాయనే ఆశతోవున్న భారత ప్రజలు ఆదుర్దాతో ఎదురుచూస్తున్నారు. భారతిప్రభుత్వం అనుసరిస్తున్న 'స్వతంత్ర విదేశాంగవిధానా' నికి ఇదా అర్థం. దీన్నిగురించి ప్రపంచం అంతటా అనేక వాదోపవాదాలు సాగుతున్నా, దీన్ని సక్రమంగా అవగతం చేసుకొన్నవారు ఒక్కరూ లేరు.

తాటస్థ్యం కాదు

'స్వతంత్ర విధానం' అంటే తాటస్థ్య విధానంకాదు. ప్రపంచయుద్ధం అనివార్యమైతే, ఆత్మస్వాతంత్ర్యంకోసం, శాంతికోసం పోరాడే స్వతంత్ర దేశాలపక్షాన, భారతిదేశం రణక్షేత్రంలో దిగటానికి యెలాటి అభ్యంతరమూ లేదు. భారత విదేశాంగవిధానం కర్మరాహిత్యంకాదు. శాంతిని, స్వాతంత్ర్యాన్ని, తనతో సహకరించగల దేశాలతో మైత్రినీ, తన ఆర్థికపరిస్థితిని వెనుకబడివున్న ఇతర దేశాల ఆర్థికపరిస్థితిని పెంపొందచేయటానికిగానుఉద్దేశింపబడిన సమగ్రకార్యాచరణ. ముందుగా నేయే కూటమిలోనో చేరిపోయి తన కార్యాచరణ స్వాతంత్ర్యాన్ని కోల్పోవటం భారతి దేశానికి యిష్టంలేదు. ఏ సమస్యకు ఆ సమస్యను దాని మంచి చెడుగులను బట్టి భారతదేశం అవగతం చేసుకుని యుక్తమని తోచిన పద్ధతిని వ్యవహరించుతుంది.

మొదటి పరమాశయం శాంతి; రెండవది ఏ కూటమి అధికారానికీ తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించటం; మూడవది ఐక్యరాజ్య సమితిని సర్వవిధాలా బలపరచటం. ఐక్యరాజ్య సమితిలో లోపాలు లేవని కాదు; ప్రపంచ దేశాల సమష్టి శాంతిభద్రతలను సాధించుకోవటానికి, ఇంతకంటే సర్వతోముఖమైనసంస్థ మరొకటి ఇంతవరకు మానవచరిత్రలో యేర్పడలేదు.

మరి రెండు విషయాలను కూడా అవగతం చేసుకుంటేగాని భారతి విదేశాంగ విధానంయొక్క సమగ్రస్వరూపాన్ని మనం బోధపరచుకోలేము.

(1) భారతిదేశం, జాతి విద్వేషం, సామ్రాజ్యవాదం, బలవత్ విధానం యే రూపంలో యెక్కడ పొగిజా జాన్ని ప్రతిఘటించి తీరుతుంది.

(2) తోటి ఆసియా రాజ్యాలన్నిటితోనూ స్నేహసౌహార్దాలు పెంపొందించుకోవాలని అభిలషించుతుంది.

భారత దేశపు గత చరిత్ర, ఆసియా గడ్డమీద భారతదేశం ఉనికి యీ రాష్ట్రతలను భారతదేశానికి సంక్రమింపజేస్తున్నయ్.

పై విషయాలను బట్టిచూస్తే అమెరికా భారతదేశాల దృక్పథాలలో ఏమీ లేదా కనుపించదు. ఐక్యరాజ్య సమితిని బలపరచటం ద్వారా ప్రపంచ స్వాతంత్ర్య భద్రతలను సాధించాలనే ఆశయం ఉభయదేశాలకూ వుంది.

అమెరికా భారత దేశాల దృక్పథాలలో వున్న తేడాలు

పిదాంతరిత్యా తేడా ఏమీ కనుపించకపోయినా ఉభయదేశాల మధ్యను, పరస్పరవిభేదాలు కొన్ని ఏర్పడివున్నయి. ఇందుకు రెండు కారణాలున్నయ్.

(1) అమెరికా భారతదేశానికి జరుగవలసివున్న న్యాయాన్ని ఉపేక్షించి భారతదేశానికి చాలా నష్టదాయక మైన సంధాలో, కొన్ని ప్రభుత్వాలను, విధానాలనూ బలపరుస్తున్నదని భారతదేశం భావిస్తున్నది.

(2) భారతిదేశం అనుసరిస్తున్న విధానం, అమెరికా దృక్పథాలను గాని ప్రయోజనాలను గాని కొంతవరకైనా బలపరచటం లేదని అమెరికా అభిప్రాయపడుతున్నది.

ఉభయదేశాల మధ్యనూ మతిభేదం పొడసూపటానికి ప్రథమ కారణం కాశ్మీర్ సమస్య. కాశ్మీర్ సమస్య విషయంలో భారతి దేశం పక్షాన సంపూర్తిమైన న్యాయం వున్నదని తెలిసికూడా బ్రిటనుతో కలిసి గత సంవత్సరం ఫిబ్రవరిలో చాలా పాక్షికమైన తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ సందర్భంలో, కాశ్మీరు భారతి దేశంలో కలిసిన విధానం న్యాయశాస్త్రబద్ధమైనదా కాదా అనేది ప్రధానాంశం. ఐక్యరాజ్యసమితినియోగించిన అన్ని కమిషనూ, అందరు అధికారులూ, దన్ని చట్టబద్ధమైన చర్యగా అంగీకరించారు. కాశ్మీర్ గడ్డమీద వాకిస్థాన్ సేనల ఉనికి అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధమైనదని ప్రకటించారు. సర్ ఓవన్ డిక్సన్ వంటి న్యాయశాస్త్ర పండితుడు ఈ విషయాన్ని విస్పష్టంగా ప్రకటించాడు. అలాంటి సందర్భంలో కాశ్మీరుకు సంబంధించిన పైనిక వ్యవహారాల విషయంలో పాకిస్థానుకు జోక్యం వుండాలని ప్రతిపాదించటంలో, అమెరికాకుగల ఆత్మశుద్ధియేవిటి? అని భారతదేశం అడుగుతోంది.

దూరప్రాచ్య సమస్యలు

దూరప్రాచ్య సమస్యలను పరిష్కరించటానికి అమెరికా అవలంబించుతున్న విధానం భారతిదేశానికి నచ్చటంలేదు. అమెరికా విధానంవల్ల యుద్ధప్రమాదం మేర్పడుతుందని భారతిదేశం భయపడుతున్నది. రెండవది, తన యిరుగు పొరుగు దేశాలతోగల స్నేహాన్నిచంపుకోవటం భారతిదేశానికి యిష్టంలేదు.

అమెరికా చైనాలో యేర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించనంటోంది. చైనాకు ఐక్యరాజ్యసమితిలో స్థానం యివ్వటానికి వీలులేదంటోంది. చియాంగ్ కైషేక్ నూ, ఫార్మోజాదీవిలో పెట్టి యేదో విచిత్రమైన కథ నడుపుతోంది. ఇండో చైనాలో ఫ్రెంచివారిని చైనకేసుకుని బావుదాయి కీలుబొమ్మను సమర్థించుతోంది. కొరియాలో 38 వ అక్షాంశ రేఖను అతిక్రమించి ఉత్తర కొరియనులతోనూ వారి కమ్యూనిస్టు స్నేహితులతోనూ తలపడాలని చూస్తోంది. జపానుతో ఉదారమైన శాంతిసంధి యేర్పాటు చేసుకునికూడా, జపానులో తన సైన్యాలను అట్టిపెట్టాలనీ, రైకూ పోనిక్ దీవులను తన అధికారంలో వుంచుకోవాలని అభిలషించుతోంది. ఇలాంటి విధానాన్ని అవలంభించటంలో అమెరికా అభిప్రాయం యేవిటి?

(1) కమ్యూనిజం వ్యాప్తిని మొగ్గలోనే తుంచివేయాలి. అందుకుగాను యుద్ధానికి అవసరమైన కీలకస్థానాలన్నిటినీ కమ్యూనిస్టుల చేతుల్లోకి పోకుండా స్వాధీనంచేసుకుని అట్టిపెట్టుకోవాలి.

(2) భవిష్యత్తులో కమ్యూనిస్టులు దురాక్రమణ యుద్ధానికిదిగితే, తనతో కలసి పోరాడేవాళ్లను కొంతమందిని తయారుచేసుకోవాలి.

కాని యీ సంఘటనలను భారతి దేశం యే దృష్టితో చూస్తోంది.

(1) కమ్యూనిస్టు దురాక్రమణయే దో సైన్యత్రవచ్చి పడబోతోందనే విశ్వాసం భారతి దేశానికి లేదు.

(2) కమ్యూనిజాన్ని అరికట్టడమే ఆశయమైనట్లయితే, విదేశాల జోక్యం పట్ల ఏహ్యభావంగల, ఆసియా దేశాల జాతీయ మనోభావాలను గౌరవించాలి. అంతర్జాతీయ సహకార విధానంద్వారా ఈ వెనుకబడిన దేశాలను పైకితీసుకురావాలి.

(3) రష్యా చైనాలు రెండూ ఎలాగూ కమ్యూనిస్టు దేశాలుగా స్థిరపడిపోయినై గనుకనూ, కమ్యూనిస్టు దేశాలూ యిరుగు పొరుగు దేశాలుగా కలసి మెలిసి బ్రతికితీరవలసిన అవసరం యేర్పడివున్నది గనుకను, ఈ రంగంలో సంప్రదింపులకు మించిన సాయుధ సంఘర్షణలకు తావులేదు.

అమెరికా వాదన

(1) కమ్యూనిస్టు చైనాను సమర్థించటంలోనూ, కొరియా దీవులను రష్యాకు అప్పగించేయాలనటంలోనూ, జపాన్‌లో అమెరికన్ సైన్యాల ఉనికినిగురించి, ఇండో చైనా విషయంలోనూ భారతిప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు (అలాంటి భారతిదేశం ఉద్దేశం కాకపోయినా) కమ్యూనిస్టుల ప్రచారానికి సాయపడుతున్నాయి.

(2) భారతిదేశం, తనను మాత్రమే ధర్మంకోసం నిలచివున్నట్లు వ్యవహరించుతున్నది.

(3) కమ్యూనిస్టులపట్ల అమెరికా అనుసరిస్తున్న విధానాన్ని భారతిదేశం సంపూర్ణంగా ఆమోదించటం లేదు.

(4) 1947, 49 సంవత్సరాలలో బ్రిటిష్ డచ్ సేనలు ఇండియా పసిఫిక్ ప్రాంతాలనుంచి వైదొలగి పోవటంవల్ల యేర్పడిన ఖాళీని సైనికంగా భర్తీ చెయ్యకపోతే దూరప్రాచ్యంలోని చిన్న దేశాలు కమ్యూనిస్టు దురాక్రమణకు గురిఅయ్యే ప్రమాదంవున్నది. గనుక అమెరికా అనుసరించుతున్న విధానం సక్రమమైనదే.

(5) ఆటా చూటా లేని అజ్ఞాతి కర్తృవును సంహరించటానికంటూ సైన్య సమీకరణకు పూనుకోవటం హాస్యాస్పదమంటూ, ఐక్యరాజ్యసమితి (1950 నవంబర్) శాంతి తీర్మానానికి భారతిదేశం వెనుకంజవేయటం అమెరికాకు నచ్చలేదు.

ఇవే ఉభయదేశాల మధ్యనూ ప్రధానంగావున్న మతిభేదాలు. నిజానికి ఈ రెండుదేశాల ఆశయాలలో తేడా యేమీలేదు. పరస్పరం అర్థంచేసుకోలేక పోవటమే అనవసర అనుమానాలకు కారణం. (స్టేట్స్‌మన్)

"నీకు ఇల్లు వాకిలి లేదని పిల్ల నివ్వలేదురా" బూరెలతో భోజనం నిండిన బొజ్జ పుక్కిరిబిక్కిరి అవుతోంటే పట్టుపంచి సరిచేసుకుంటూ పెద్దల వైపుకాలె వస్తున్న నన్ను చూచి అన్నాది పార్వతిమ్మ. చటుల్న ఆమాట విననగానే టాంకులాగ ఆగిపోయాను. తివచేతిమీద ఎందరెందరకో ఎన్నెన్నో శుభకార్యాలు చేసినదగుటచేతి బంధువులందరిలోను కీర్తి వార్జించి ప్రేమాస్పదాలకు పాత్రురాలయింది. ఆమె తప్పన్నవాళ్ళని ఏవిధంగా మందలించినప్పటికీ ఆమెమాట కాదన లేరు. పదిమందిలోను చమత్కారంగా సున్నితమైన హాస్యవచనాలు మాట్లాడినా ఎదుటివాళ్ళు హి, హి, హి అంటూనే ఏదో సమాధానం చెప్పి తప్పుకుంటూ వుంటారు. ఇప్పటికే ఏబయ్యోపడి దాటింది. అందుచేత నేను ఏమీ సమాధానం చెప్పలేక అవాయి ప్రకారంగా హి, హి, హి అనే నవ్వేను.

"నీకు ఇల్లు వాకిలి లేదని పిల్ల నివ్వలేదురా" మళ్ళీ అన్నాది. ఈ దఫా నేను నిజంగా ఫ్యూజియామా పర్వతం మాదిరిగా అగ్నిపర్వతాన్ని అయ్యేను. కాని హృదయం మాత్రం బద్దలేసిపోలేదు. ఆ సమయంలో "ఓర్పు కవచం వంటిది" అని నెనురు వేసుకోవడంచేతి. అప్పటికే ముట్టడించేరు నా చుట్టూ స్త్రీలు. పార్వతిమ్మకు ఏం ప్రత్యుత్తరం యివ్వాలో తెలిసిందికాదు. గాయం మానిన హృదయం కొంచెం రేగింది. అశ్రుతులు జల్లినట్లుగా చుట్టూ మూగిన స్త్రీలు ప్రశ్నపరంపరలు కురిపించేరు.

"ఎవరబ్బాయి అంటే ఎవరబ్బాయ"ని

"మన చెల్లూరి బుల్లెమ్మ కొడుకు" అని పార్వతిమ్మ అన్నాది.

పన్నెండేళ్ళక్రితం అంటే మేం బాగున్న కాలంలో శుభకార్యం వున్నప్పుడల్లా ఎవరిదో వొకరిది ఏదో ఒక శుభకార్యం మా యింట జరిగేది. ఆ ఖర్చులన్నీ మా నెత్తిమీదే రుద్దబడేవి: స్నేహితులకు, నిరాధారులకు సహాయాలమాట చెప్పక్కర్లేదు. ఇక బంధువులరాక, రోసులరాక చెప్పవలసివస్తే అదో పెద్ద జైరీ అవుతుంది. మా నాన్నగారి బావమరుదులు వరైరా వగైరాలు ఏదోవూరు నుంచి వ్యభిచారులతో సహవచ్చి వారికయ్యే భత్య కర్చులు సహితం జాగ్రత్తగా ఎంతవడకోలో, ఎంత అనుభవించాలో అతనికి ఒక కుమార్తె ఇద్దరు కొడుకులు పుట్టేటప్పటికి తుయ ప్రత్యక్షమైంది. నాటికి ముదిరిపోయింది. ఆ జబ్బు విషయంలో వాళ్ళకున్న ఆస్తి అంతా మంచి నీళ్ళ ప్రాయంగా ఖర్చుచేసేరు. చివరికి రాజమండ్రీ శానిటోరియం ఆస్పటల్లో చేర్పించేరు. అక్కడకూడ రోజురోజు అభివృద్ధి అవుతోన్నట్టు లోచింది. భార్యబిడ్డలు తల్లిదండ్రులు సోదరులు అందరూ కన్నీళ్లు కారుస్తున్నారు. దుట్టాలునిట్టూర్పులు విడుస్తున్నారు. మా అమ్మ, నాన్నగారు, నేను అందరం కలసి అతన్ని చూడ్డానికని రాజమండ్రీ వెళ్ళి వారంరోజులున్నాం. ముమ్ములను చూడగానే ఎండిపోయిన కండ్లలోనుండి కన్నీరు వదలేదు. ధైర్యం పూర్తిగా సడించిపోయింది. బ్రతుకు తానే ఆశవదులుకున్నాడు. మా అమ్మను చూడగానే ఆధైర్యము, సంతోషం రెండూకలిగేయి.

"బ్రతుకుతానే ఆశ లేదక్కా" ఆయాసంతో దగ్గుతూ అన్నాడు.

"ఆధైర్య పడకువాయనా !అన్నాది మా అమ్మ.

నన్ను చూచి మాఅమ్మతో అక్కా మనమంగను నీకొడుకుకిచ్చి పెళ్ళిచేసే భారం నీదేవుంది. వాడికిస్తే నీకూతురు సుఖపడుతుంది. చదువుకుంటున్నాడు, బుద్ధిమంతుడు. పైచాటికి వళ్ళకున్నదేలేదు. మంగ మనఇంటిలోనే వుండిపోతుంది. నేను చచ్చిపోయినప్పటికి మంగను నీకోడలుగా చేసుకోతప్పదిక్కా బహు నిమ్మదిగా కల్పించుకొంటున్నవోపికతో ఆశగా చెప్పేడు

మా అమ్మదగ్గిర వగానం తీసుకున్నాడు. అప్పుడే మంగళధ్వనులు వినిపిస్తున్నట్టు హృదయం పరిస్తున్నట్టు సంతోషించేడు.

"ఆషాఢమాసం అయింది శుభకార్యం వుంటే నీళ్ళిద్దరి మీద నాళ్లు ఆక్షింతలు వేసేవాడ్ని" దిగులుగా అన్నాడు పాపం. నాకు మంగనివ్వాలని మానవత్వపు కిలాసాగా వున్న నోజుల్లో పార్వతిమ్మ మొదలైనవాళ్లందరూ అనుకునే వున్నారు. అసంగతి నాకు మంగకుకూడ తెలుసు ఇప్పుడు మాత్రం గాఢమైన భావాలతో వివాహపు వాగ్దానాలు తుయరోగి మధ్యమాముధ్య నిలచిపోయాయి కోగి తల్లి అయిన పార్వతిమ్మకుకూడ అటు మామయ్య ద్వారాగాని, ఇటు మా ద్వారాగాని తెలియలేదు ఆ మాటలు హృదయాల్లోనే హత్తుకుపోయాయి

పద్దెనిమిదిమాసాలు అహోరాత్రాలు బాధపడి క్షీణించిపోయిన మామయ్య పరమపదంచేడు. పట వృక్షం కూలిపోయిందన్నారు. పత్రం రాలిపోయిందన్నారు. అందరూ కన్నీరు ఏకధారగా కార్చేరు మామయ్య బ్రతికివున్నరోజుల్లో పదేపదే కలవు రోజులు వచ్చినప్పుడల్లా మామయ్య గారింటికి వెళ్ళేవాడ్ని అందరూ అల్లుడ్ని గౌరవించినంత గౌరవించేవారు. మంగతల్లికూడ "అల్లుడుగారూ" అంటూ మర్యాదగ సంబోధించి తలుపు చాటునుండే క్షేమ సమాచారాలు తెలుసుకునేది. మామయ్యకు నన్ను చూస్తున్నంతసేపు చెప్పలేని ఆనందాన్ని నాకు చూపించేవాడు పార్వతిమ్మ మామ్మ - తాతయ్యగారు, వొక రేమిటి. ఇంటిల్లిపాది అపరిమితానంద భరితులయ్యేవారు.

మంగిని ప్రేమించటంలో మామూలుగా అందరివలె నేను ప్రేమించలేదు మనస్సార ప్రేమించేను సుఖంలో చిరునవ్వు చిందులు త్రొక్కుతూ

(ర-వ పేజీ చూడుడు)

క థా ని క:

మనసు కలసిన మంగి

శ్రీ తెలిదేవర భీమశంకరం

అనుభవించి చక్కగా దారితీసేవారు. అంటే అన్నితరహాల వ్యక్తులకు అందుబాటులో వుండే మా యింటి పేరు చెప్పేటప్పటికి ఒక్కసారి అందరకూ జ్ఞాపకం వచ్చిన మూలాన్ని గౌరవించేరు. అప్పటిరోజుల్లో ఆత్మాగము ఆశక్తి, ఆసిరి అదంతా సత్రగహాల నరాల బిగువు అనాలిమరి. వోపికతగ్గిన మొగుణ్ణిచూస్తే మొత్తబుద్ధి వేస్తుంది అన్నట్టుసత్రగహాలుచిసుకున్నాయి. కొన్ని లేచిపోయాయి. కొన్ని ఏడుస్తున్నాయి. మిగిలినవి నిద్రపోతున్నాయి. ఈసంతి గొడవంతా పన్నెండేళ్ళ మధ్య జరిగిన చరిత్ర.

పార్వతిమ్మ దగ్గిరవరసకు నాకు అమ్మమ్మగా అవుతుంది "మీనాన్న, అమ్మరాలేదేమిరా" అన్నాది.

అమ్మకు చాలా సుస్తీగా వుందంట వీలుంటే బహుశా మా సాయంత్రము నాన్నగారు మాత్రము రావచ్చు నేమో"

"విస్తర్లు ఎత్తడానికి వస్తాడా" అన్నాది నవ్వుతూను. అయాడెవళ్ళు మధ్య మనదెప్పుడూ ఒకటే రకం బాజామూలాన్ని పార్వతిమ్మడిగిన దానికి సమాధానం హిహి...హి. యే, చచ్చిచెడి అమ్మయ్యాను కుంటూ స్త్రీ ముఖానుండి బయటపడి మరోగదిలో ప్రవేశించి బట్టలు ధరించి పడకకుర్చీలో నడుంవాలేస్తే. నాబుర్రలో మివను చక్రాలవలెఆలోచనలు తిరుగుతున్నాయి:

"ఇల్లు వాకిలి లేదని పిల్ల నివ్వలేదురా" పదేపదే చెవుల్లో మారుమ్రోగుతున్నాయి. ఆవేశం వుద్భవిస్తోంది. లేమి వుద్భరించుతోంది. కోపం పొంగుకు వస్తోంది. వున్నది వున్నట్టు అన్నప్పట్కి ఆమాట పదిమందిలోనూ అన్నా - నాచెవిలో పడవెయ్యకపోయినా బాగుండేది. ఇంతబాధపడేవాడ్ని కాదు.

సిగరెట్టు ముట్టించి ఒక్క దమ్ము లాగి బయటకు పొగను వదులుతున్నాను. నాకు ఎదురుగావున్నగదిలో సన్నని నిగొంతుక వొకటి వినిపిస్తోంది. ఎవరో సమయానికి విసుగుస్తున్నట్టుంటే మిటాయని నోటినుండి వదులుతున్న పొగను ఆపి డొప్పల్లాగ చెవులు పెటి ఆలకించేను. వీణాతంత్రులు-మీటే భామినికి కృతి వేస్తున్నట్టు నోటిలో పాడుతున్నట్టు గ్రహించేను. కొద్దిసేపట్లో కంఠం కొంచెం శ్రావ్యంగా వినిపించడం ప్రారంభిమైంది. ఈసారిపొగను సంతోషంగా విడిచి పెట్టేను. కాని... ఆమె కనిపించడంలేదు. ఆమె ఎవరైవుంటారా యని మనస్సు వుత్రూతలూగుతూంది.

"మసుపదొరికిన మాయింట...

పడకగదికి" అని ఆలాపించుదామనుకున్నాను. శరీరం ఝల్లుమంది, కంఠంకొంచెం ముందడుగు వేసింది పెదిమలు కదలడానికి సాహసించేయి. ఆసెకనులోనే అంతా తారుమారైంది. నావాటం, నావేషం, నాదమ్ము అంతా పరిశీలిస్తున్నాడు నేనున్న గదిలోనే ఆమెనుండివచ్చే పాటను వించాను ఓపెద్దమనిషి. మనం నోరిత్తడానికి వీల్లేకపోయింది. కొంపదీసి ఈయన కుమార్తె అయితే ఎంత ప్రమాదం వచ్చును" నయం నోరు జారలేదు." అనుకున్నా.

"నీకు ఇల్లువాకిలి లేదని పిల్లనివ్వలేదురా" స్ఫురణకువచ్చింది. ఈ వాతావరణంలో ఆమాట బాధించడానికి కావలసిన శక్తిని కోల్పోయింది 'ఎవరోయి'...అని మరోపాట పాడుతూంది. చక్కగా వినిపిస్తూంది. శ్రవ్యానందంగావుంది. ఆమె హృదయంలో తీరనిబాధ తొండవ మాడవచ్చిన నామనస్సు దోస్యం కొబుతూంది. ఆలోచనలు పేకముక్కలు కలిసిపోయినట్లు కలిసిపోతున్నాయి. ఏదో పనివున్నట్లు ఆ గదిలోకి వెళదామనిపించింది.

పార్వతిమ్మ వాదగ్గరకువచ్చి క్రింద కూర్చుంది.

"నీకు యిల్లువాకిలి లేదని పిల్లనివ్వలేదురా" అన్నాది.

ఈమాట వినగానే పార్వతిమ్మమీద రోడ్డింజను పడిపించేద్దామన్నంత కోపం వచ్చింది. ఇంజనులో నీళ్లు బొగ్గు లేకపోవడంచేత స్టార్ట్ చేసినా ఇంజను కదలలేదు. ఎందుకు కదులుతుంది. ఆమె అన్నట్టు యిదేలేదు ఆస్తిలేదు-దమ్ము పూర్తిగా లేదు. స్కూల్ సైనలన్నా ప్యాస్ కాలేదు. అటువంటప్పుడు పొరపడువస్తే ప్రయోజనం ఏమిటి?

"నిజంకూడ అంతే మామ్మ" అన్నాను. పిల్ల కొంచెం పలగా వుంటుందని - నీవు చదువుకున్న వాడవని ఒప్పుకుంటావో ఒప్పుకోవో యని నీకివ్వలేదురా" అన్నాది.

"వాకు చాలా సంతోషం మామ్మ" హృదయపూర్వకంగానే అన్నాను. పెండ్లికొడుకుకు చాలాగొప్పరాల భూమి వుంది. ఏభైవేల రూపాయల రొక్కం వుంది, యేవో మిషన్లు వున్నాయి.... అని చెప్పబోయింది.

"పెళ్ళి తూతు చాలా సుఖపడు

నీవేయోవేన
ఉజ్జ్వలజీవనానికి
విశ్వసనీయమార్గము

పండిత.డి.గోపాలాచార్యుల వారి
జీవామృతం

బిగువైన కండరములతో
స్వచ్ఛమైనమైన ఉష్ణరక్తముతో
తేజోవంతమైన వర్చస్సుతో
నాదంపుట్టించే నరములతో
సుఖమయ జీవనమును
ప్రసాదించేది,
జీవామృతం.

ఆయుర్వేదాశ్రమం ఏమిటెడ్
మదరాసు 17.

M·A·N
Ackerdiesel

4 చక్రముల డ్రయివుతో
చక్రముల ట్రాక్టరు

- గంటకు అర గాలను నూనె మాత్రమే ఖర్చు అవుతుంది.
- 4 చక్రాల డ్రయివువల్ల ఎక్కువ వేగము, ఎక్కువ లాగుడు శక్తి లభించును.
- మైలుకు టన్నుకు 10 కానుల ఖర్చులతో 12 టన్నుల బరువు లాగు శక్తి కలదు.
- మొదటి 600 పని గంటలలో ఉచితముగా సర్వీసు.
- గ్యారంటీ భాగములు చెడిపోయినచో ఉచితముగా క్రొత్తవి అమర్చబడును.
- విడి భాగములు స్టాకులో సిద్ధముగా దొరకును.

నేడు పెట్టుబడి పెట్టి
రేపు లాభము పొందండి

ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
గోకాల్ అండ్ హాఫ్‌మన్ లిమిటెడ్,
9, వాడ్డీ రోడ్డు, పోస్టు బాక్సు 1638.
ఫోర్టు, బొంబాయి - 1.
ఫోనులు: 31749. Grams: "AUSPICIOUS"

కత్తినాట్లు, గాయాలు
బొబ్బలు, కాలిన పుండ్లను
Zam-Buk

జామ్-బక్
బాధను ఉపశమింపజేసి,
నివారించే
అంటిసెప్టిక్
సాధనం

జామ్-బక్
ఎంత త్వరలో
మాన్పుతుందో
చూడండి.

జామ్-బక్ మూలికలతో తయారైన మలామా సత్వరం, నిశ్చయంగా పనిచేస్తుంది. ఎందుకంటే దీనిలోని అమూల్యమైన కొషర లక్షణాలు, అంటిసెప్టిక్ లక్షణాలు గల మూలికా వ్యాధిగల చర్మం పొరలలోనికి వెంటనే లోతుగా ఇంకుతాయి. జామ్-బక్ బాధను, మంటను, నివారిస్తుంది. జామ్-బక్ ప్రమాదకరమైన క్రిములను సంహరించి, రక్షకారకుండా చేస్తుంది. జామ్-బక్ చర్మాన్ని నిరపాయంగా, త్వరగా, సవ్యదపరిచి, తిరిగి ఆరోగ్యవంతమొనర్చుతుంది. జామ్-బక్ కత్తినాట్లు, గాయాలు, వుండ్లు, ఒరుపురుపుండ్లు, ఎగ్జిమా, కోన్ మున్నగు చర్మవ్యాధులు క్రిములకాట్లు నివారించుటలో ప్రపంచంలో అత్యుత్తమ సాధనం. జామ్-బక్ పాదవ్రణాలను, మూలశంకను అద్భుతంగా నివారిస్తుంది.

జామ్-బక్-చర్మవ్యాధులకు జగద్విఖ్యాతమైన ఉత్తమమలామా
అంతు సంబంధమైన కొవ్వుచేరలేదని హామీ కలదు.
ఏజంట్లు: దాదా అండ్ కో, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు.

మలేరియా

మూసకూడా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మలేరియా నివారణకు ఇక్కడ ఇస్తున్న క్వినా మలేరియా ఎక్కువమంది మనుష్యులను బాధపడుతున్నది.

ఈ సంవత్సరం కనీసం 30 కోట్ల ప్రజలు మలేరియా బారిన పడగలరు. వీరిలో కనీసం 30 లక్షల మంది మరణిస్తారు.

క్వినా!

సగటు 120 పిండ్లుగా మలేరియా నివారణకు క్వినా సమర్థవంతంగా ఉంది. రోజుకు 1 నుంచి 1,3 గ్రాములు 15 (15 నుంచి 20 గ్రేనులు) క్వినా కి నుంచి 7 రోజులవరకు వేసినట్లయితే అది మలేరియా ఒక శాతానికి తగ్గుట చేస్తుంది.

తరిగి, తరిగి జ్వరం మలేరియాను పూర్తిగా నయం చేసేందుకు క్వినిన్ 14 రోజులు వేసినట్లయితే ఉత్తమంగా పనిచేస్తుంది ఈ పొడరు ఇజిప్టు వారగు హెల్త్ ఆర్గనైజేషన్ (1950) వారి నిపుణులు సంతుంచే పరీక్షలు చెయ్యబడింది.

K 1.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్, విజయవాడ.

సీజను డిపాజిట్లు

పొదుపుఖాతాలలోను, బ్యాంకు బ్రాంచీలలోను, సీజను డిపాజిట్లు మూడు నుండి తొమ్మిది నెలలవరకు రూ 100/- లు అంతకుపైన అంగీకరించబడును. సంవత్సరమునకు నూటికి రూ.4—8—0లు చొప్పున వడ్డీ యివ్వబడును.

మ. సూర్యనారాయణ,
మేనేజింగు డైరెక్టరు.

ఆస్పులు

ప్రతి సులభ మైన మరతులమీద అస్పులు యీర్పాటు చేయబడును. మీకు కావలసినది తెలుపుతూ జాబులు యింగ్లీషులో వ్రాయండి. Noble Bros., Post Box No. 23, Baroda.

దక్షిణ రైల్వే

నోటీసు

అరబము, తెలుగు కన్నడము లో అర్థసం. పు టైం టేబిల్సున్ను అరబము తెలుగులో సబర్బన్ టైం టేబిల్సున్ను ముద్రించి పబ్లిషు చేయుటకు టెండర్లను కోరుచున్నది 1-2-52 తేదీ గల యీ పత్రికయందు కెలువడిన టెండరు నోటీసు విషయమున, టెండరు ఫారములను జారీ చేయుటకును సీలువేసిన టెండర్లు మద్రాసు 3, సదరన్ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసులో తీసుకొనుటకును తేదీలువరుసగా 1952 ఫిబ్రవరి 25 వ తేదీ వరకున్ను మార్చి 4 వ తేదీ వరకున్ను పొడిగింపబడినవి.

కే. ఎల్. క్రాఫర్డు,
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.
మద్రాసు, 11-2-52



మద్రాసు బ్రాంచి.
ఆంధ్ర యూనియన్ బిల్డింగ్సు,
తంబుచెట్టి వీధి, మద్రాసు 1.
అనంతపూర్ బ్రాంచి: ఎక్స్టెన్షన్సు, అనంతపురం

పాలమగంధ లేహ్యం

పనామెహములు మేహపొడలు, మచ్చలు, కురుపులు, చర్మవ్యాధులు, కుష్ఠు, మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను అరికట్టుటలో అద్భుతమైనది. 2 డబ్బీలు రాలును. 20 తులముల డబ్బీ రు. 2-0-0, పోస్టేజి ప్రత్యేకము.

పి.సి.ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, (నెల్లూరు జిల్లా.)

వారఫలాలు

ఫిబ్రవరి 17 వ తేదీ మొదలు 23 వ తేదీ వరకు

శ్రీ రావినూతల ఆంజనేయులు

గ్రహస్థితి

రవి బుధులూ రాహువూ (కుంభం). శుక్రుడు (తుల). గురువు (మీనం). శుక్రుడు (మకరం). శని (కన్య). చంద్రుడు (తుల, వృశ్చిక, ధనుర్మకరాల్లో).

రాశ్యంతర గ్రహయోగములు

21 గురువారి (సమసప్తకం). 22 రవి బుధ (యుతి).

మార్కెట్టు మార్పులు

21 గురువారి సమసప్తకంవరకూ వెండి బంగారాలూ కొద్దిగా మొదలగు కొన్ని దినములు హెచ్చుగా యుంటాయి. తరువాత మందంగానే యుంటవి. స్పెక్యులేషన్ మూసుకొనడం యుక్తము. ఇనుములూ తాళాలు కొద్దిగా తగ్గుతాయి. పేపరు సరుకులు ఒక శాతానికి పడుట చేస్తుంది.

తరిగి, తరిగి జ్వరం మలేరియాను పూర్తిగా నయం చేసేందుకు క్వినిన్ 14 రోజులు వేసినట్లయితే ఉత్తమంగా పనిచేస్తుంది ఈ పొడరు ఇజిప్టు వారగు హెల్త్ ఆర్గనైజేషన్ (1950) వారి నిపుణులు సంతుంచే పరీక్షలు చెయ్యబడింది.

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-పాదం)

ఈ వారంలో ముఖ్య గ్రహబలం మిమ్మల్ని అనుకూల పరిస్థితులలో యుంచదు. పలుమారు ప్రయత్నాలకు ఆటంకాలు కలుగుతవి. వృత్తి ఉద్యమాలలో విరుగుడులుగుతుంది. కార్యక్రమం అనుకున్నట్లు పడదు. మనస్సునకు తొందరలేగే పరిస్థితులు ఏర్పడుతవు. పుణ్య ధర్మ కార్యాలు అనుకున్నట్లు జరుగవు. 17,28 ప్రయాణానికి ముఖ్యులను కలవడానికీ, శుభ సంప్రదింపులకూ మాత్రం మంచిది.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 17 ప్రయాణం, విందు వినోదాలకూ అవకాశాలు ఎక్కువ. 18, 19 ల్లో పరిష్కారాలూ నూతన యత్నం, వ్రాతలూ ముగించండి. 20, 21, 22 ల్లో ప్రయత్నించి జేసినీ సక్రమంగా ముగించలేరు. చేతికి అందినవి జారిపోతవి. సంఘ వ్యవహారాల్లో అత్యంత జాగ్రత్త అవసరం. వారాంతంలో స్వల్ప అనారోగ్యం, బంధువులతో కలహం 17 శుభవార్త.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 17 బద్ధకంవల్ల ఎటుపోకూడా ఇష్టం కలగదు. మిత్రులు ఆశాభంగం కలిగిస్తారు. 18, 19 ల్లో గత వారంలో కలిగిన లోపాలు సర్దుకొనవలసి కలుగుతాయి. డబ్బు చేతికి వస్తుంది. వస్తువాహనాలు లాభకరంగా క్రయ విక్రయాలు జరుపకలుగుతాయి. పరిష్కారాలు అనుకూలంగా ముగుస్తవి. 20, 21, 22 ల్లో ప్రయాణం ఆప్తులవల్ల మేలు కలుగుతుంది. 23 ఆరోగ్యభంగం.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో 19 తేదీ దయంవరకూ ఎంతో శ్రమపడినా తలపెట్టిన కార్యాల్లో ముందుకు పోలేకపోతారు. సంఘ సమాజిక వ్యవహారాల్లో మీ ఆలోచనలు నెరవేరవు. ఇరుగు పొరుగు ఆక్షేపణులకు గురియాతారు. 20, 21 ల్లో శ్రమకు తగిన ఫలితంయుండదు. 22, 23 ల్లో పరిష్కారాలు ప్రయాణం సుముఖంగా యుంటవి. స్పెక్యులేషన్ పేకాటలూ లాభం కలవు.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో మీ వృత్తి యుద్యమ పరిస్థితులు కొంతి ఎగుడు దిగుడుగా యుంటవి. 17 ఆప్తులను గురించిన ఆందోళన తొలగుతుంది. వ్యాపార పరిస్థితులు అనుకూలంగా యుంటవి. 18, 19 ల్లో గోటితో పోవుదానికి గొడ్డలి వాడవలసి వస్తుంది. ఇంతికూ ఫలితం యుండదు. 20, 21, 22 ల్లో ఉద్యోగ నౌకరీల్లో విశ్రాంతి కలుగదు. అధికారుల అసంతృప్తికి గురియాతారు. వారాంతంలో పరిష్కారాలూ, నూతన యత్నం లాభకరం శుభవార్త.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో 17 మీ మాటలు ఇతరులకు అసంతృప్తిని కలిగించేవిగా యుంటవి. 18, 19 ల్లో ముఖ్య పరిష్కారాలూ, నూతన యత్నం ముగించడం అవసరం. 20 నుండి మీ కార్యక్రమానికి ఆటంకాలు యెక్కువ. మనస్సునకు అసంతృప్తిని కలిగించే వార్తలూ, ఉత్తరాలూ వస్తవి. ఋణదాతల వత్తిడి కలుగుతుంది. వారాంతంలో స్వల్ప ఆరోగ్యభంగం ఆశాభంగం.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో లగ్నాధిపతి కేంద్ర చలనం పంచమ రవి వృత్తి యుద్యమాలలో కొంత హుషారుగా యుండవలసిన అవశ్యకతను సూచిస్తుంది. ఆరోగ్యం గతి వారంలోకన్నా మేలుగా యుంటుంది. సంఘంలో మీ యధార్థ నడవడి ప్రశంసింపబడుతుంది. 17 మిత్రులతో విందు వినోదాలతో గడుస్తుంది. 18, 19 ల్లో కండ్లు మంటగా యుంటవి. విసుగులేని ఆలోచనలతో కాలం గడుపుతారు. 20, 21, 22 ల్లో పరిష్కారాలూ వ్రాతలూ లాభకరం 21 శుభవార్త.

వృశ్చికం (విశాఖ, 4 వ పాదం అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో ముఖ్య గ్రహచలనం ఉద్యోగ వృత్తుల్లో విశ్రాంతి నివ్వదు. ఇతరుల ఆక్షేపణలను ఎదుర్కొనవలసి యుంటుంది. 17 మిత్రులను కలుస్తారు. మిత్రుల తృప్తికై శ్రమ ఖర్చులూ కలుగుతవి. ఆరోగ్యం తృప్తికరంగా యుండదు. 18, 19, 20 ల్లో విశ్రాంతియుండదు. ఏదోయొక శ్రమకు గురియాతారు; 21, 22 ల్లో విశ్రాంతిఅవసరం. వారాంతంలో పరిష్కారాలూ పెట్టుబడులూ లాభకరం.

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో గతి నాలుగువారాల్లో మిగిలిపోయిన కార్యక్రమం ముగించకలుగుతారు. ఉద్యోగవృత్తుల్లో అనుకూలమార్పులు కలుగుతవి. డబ్బు చేతికి వస్తుంది. శుభ పుణ్యకార్యాలకై ఖర్చులు కలుగుతవి. 17 పరిష్కారాలూ పెట్టుబడులూ లాభకరం. 18, 19 ల్లో విధి లేని పరిస్థితుల్లో ఖర్చులు పెరుగుతవి. 20, 21, 22 ల్లో ఆప్తులను కలుస్తారు. ప్రయాణాలు సుముఖంగా సాగుతవి. 22 శుభవార్త.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈ వారంలో ముఖ్య గ్రహబలం మీకు అనుకూలంగాయుంది. వ్యాపార స్పెక్యులేషన్లలో మంచి అవకాశాలు కలుగుతవి. వెండి, బంగారు - సరకు వ్యాపారస్తులు పరిస్థితులను జాగ్రత్తగా గమనించడం అవసరం. పేకాటలూ-పెట్టుబడులూ లాభించకలవు. ఆరోగ్యం గతి వారంలోకన్నా మేలుగా యుంటుంది. కాని విద్యార్థులకు విద్య చక్కగా సాగదు. 17 ప్రయాణం. 19 శుభవార్త. 23 మిత్రసమాగమం.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 17, 18, 19 ల్లో మీ ఆలోచనలను కార్యక్రమంలో యుంచలేరు. 20, 21 ల్లో ప్రయాణావశ్యకత కలుగుతుంది. కాని సెరవేరే సూచనలు తక్కువ. వ్యాపార వృత్తుల్లో అభివృద్ధి ప్రయత్నాలు సుముఖంగా యుంటవి. ద్వితీయార్థమాల్లో గ్రహబలం స్పెక్యులేషన్ పందెములూ మానడం అవసరమని సూచిస్తుంది. వారాంతంలో ఫలం స్వల్పం శ్రమ యధికం. ఆరోగ్యం కూడా తిగ్గుతుంది. 22 శుభవార్త.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 19 సాయంత్రం వరకూ మీ తలంపులకూ మాటలకూ పనులకూ సంబంధంయుండదు. చక్కగా గమనిస్తే మీకే అనేక కార్యాలు చిత్రంగా అగపడుతవి. మానవత్వం ఎంతో అల్పమైంది గ్రహించకలుగుతారు. అమ్మనుల గ్నాల్లో కుజ గురువులు కార్యసాఫల్యతను అగపరచి విశేష శ్రమకు గురిచేస్తారు. గమనించి పెట్టుబడులూ మొదలగునవి జరపడం అవసరం. 20, 21, 22 ల్లో ప్రయాణం. 23 పరిష్కారాలూ లాభకరం. శుభవార్త.

కృష్ణానదీజల వినియోగము

శ్రీ మంచళ్ల వెంకటేశ్వరరావుగారు

కృష్ణా, గోదావరినదుల నీటిని సద్వినియోగం చేసే విషయంలో ప్రభుత్వమువారు ఆలోచిస్తూయున్నారు. కృష్ణానదికి ప్రథమంలో కృష్ణా సింగమేశ్వరం అను స్కీముతో ఒక రిజర్వాయరును కట్టదలంచారు. తర్వాత క్రమేపి అది కృష్ణా పెన్నారుగా మారింది. 1947 లో కృష్ణా సంగమేశ్వరం ప్రాజెక్టువల్ల గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, చిత్తూరు మొదలగు జిల్లాలకు ఉపయోగించ గలదని ప్రభుత్వం చెప్పింది. కృష్ణా పెన్నారుగా మార్పు పొందినందువల్ల ఈ జిల్లాలకు చాలా స్వల్పఉపయోగమే గాని, వీటిలోని మెట్టతాలూకాలకు ఎంతమాత్రం ఉపయోగకారి కాలేదు.

జార్జు కాపేజిగారు (అమెరికన్ ఇంజనీరు) సిద్ధేశ్వరంపైన మరొక రిజర్వాయ కట్టమని చెప్పెననియూ, దాని వివరములు, పరికిలవలనూ వున్నంతకాలము చెప్పబడినవల్ల ప్రయోజన ముండదనియూ 1949 మార్చి అసెంబ్లీలో భక్తవత్సలంగారు చెప్పారు: ఈ రిజర్వాయరు ఎక్కడైనది, దీని వివరములు నేటికీ బైటపడికాలేదు. ఇప్పుడైనా ప్రజలకు తెలియుట చాలా అవసరముగా వుంటుంది.

మధ్య ఆంధ్రంలోని మెట్టతాలూకాలను, పల్నాడు, వినుకొండ, నరసరావుపేట, దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు, ఉదయగిరి, కంభం, మార్కాపురం మొదలగు తాలూకాలు కరువు, మెట్ట ప్రాంతాలనే విషయము జగద్విదితము. ఈ తాలూకాలకు ఇంకా ఇతర ప్రాంతాలకు కృష్ణానీరును నల్లమలకొండలోని కొర్తికనుకు లోయ ద్వారా పారుదల చేయుటకు వీలుంటుంది. నేను నా మిత్రులు చాలా కాలమునుండి కృషి చేస్తూయున్నాము. అయితే దీనికి ఇటీవలనే ప్రభుత్వము స్వస్తి చెప్పింది. ఇటీవల పులిచింతల ప్రాజెక్టు ఆందోళన బయలుదేరింది. పులిచింతల ప్రాజెక్టు సంఘము, కృష్ణానదీతీర ప్రజాసంక్షేమ సంఘం ఏర్పడినవి. మొదటిది ఆ ప్రాజెక్టును నిర్మించి, గుంటూరు జిల్లాలోని కొన్ని తాలూకాలకు ఉపయోగించవలసినదిగానూ, రెండవది కృష్ణా నదీలోయ ప్రాంతాలకు కృష్ణనీటిని పారించే విషయములోనూ కృషి చేయుటకు ఏర్పడినవని తెలిపారు:

ఈ సంఘాలు పెట్టతాలూకాలు కృష్ణానది లోయకు చెందిన వైనప్పటికిన్నీ, వారికి కృష్ణా నీటి ఫలితాన్ని కలుగజేయాలని చెప్పలేదు. తర్వాత, ముందుగా ఈ తాలూకాలకు ముఖ్యంగా కృష్ణానీటిని ఉపయోగించాలని ఆందోళనాదికృషి చేస్తూయున్నామని కృష్ణానదీతీర ప్రజా సంక్షేమ సంఘ కార్యదర్శి శ్రీ జె. వి. సోమయాజులు గారు ప్రకటించారు. అయితే వీరిని ప్రభుత్వము వారికి సమర్పించిన నివేదికను ప్రకటించలేదు. అందువల్ల ఈ ప్రజలకు సందేహములు కలుగుచున్నవి.

రామపాదసాగర ప్రాజెక్టు ప్రస్తుతం నిలిచిపోయింది. అంతికుముందు దీనిని గురించి చెప్తూయున్న ప్రకటనవల్ల, దీని కొలువ ఇబ్రహీం పట్టణమునుండి, చిలకలూరి పేటనుండి గుండ్లకమ్మ నది వరకని చెప్పబడింది.

కృష్ణా పెన్నారు, సిద్ధేశ్వరం రిజర్వాయరు నుండి ఈ తాలూకాలకు కాలువను గురించి చెప్పలేదు. పోలేశ్వరం రిజర్వాయరునుండి, కందుకూరు తాలూకాలని తెట్టు రైలుస్టేషను వరకని ప్రభుత్వం చెప్పింది.

పులిచింతల ఆందోళనపరులు దీని కొలువ ధరణికోట నుండి, చిలకజారి పేటనుండి ఒంగోలు తాలూకా పొదుపాడు వద్ద సముద్రంలో కలుస్తుందని చెప్పారు. ఇక ఈ మూడింటవల్ల పై తాలూకాలకు కృష్ణానీటిని ఉపయోగించేది లేదని అందరుగ్రహించవచ్చును. శ్రీ సోమయాజులుగారు కృష్ణా, తెలంగాణా, పెన్నారు అను శీర్షిక క్రింద ఒక వ్యాసాన్ని వ్రాశారు: దానిలో కొర్తికనుకు కొవలెననికోరేవారికి నందికొండ రిజర్వాయరు ప్రత్యామ్నాయ పుస్కీముగాను, అయితే ఇది జరగాలంటే ముందుగా చేయవలసిన పని చాలా వున్నదనియూ, పరిశోధించబడినది.-పులిచింతల, పరిశోధన పూర్తి అయినది. కృష్ణా, పెన్నారు; పరిశోధించ వలసినది కొర్తికనుకు అని చెప్పారు. వీటివల్ల, ఇక ప్రయత్నములమీద కృషిచేస్తే నిర్మిస్తే పై మెట్ట తాలూకాలకు ఉపయోగించ వలసుంటే, నందికొండ కొర్తికనుకు స్కీముల నిర్మాణము. ఇవి పూర్తియైతే కొర్తికనుకు వాంఛాపరులకు కృష్ణానీటి ఉపయోగము. ఇవి జరిగిందాక ఈ ప్రజలు వేచి యుండాల్సనూట.

కృష్ణా రిజర్వాయరులను గురించి, పరిశీలించి విచారించుటకు ఖోసా కమిటీవారు త్వరలో రాగలరని తెలుస్తుంది. ఈ సమయంలోనైనా ఈ ప్రజలు అనుభవించుచున్న కష్టములను జ్ఞప్తికి తెచ్చుకొని, భవిష్యత్తు పురోభివృద్ధికి, అతి ముఖ్యమైనటువంటి మహత్తరమైనటువంటి కృష్ణానది జలాన్ని పొందేటందుకు కృషి చేయాలి. కృష్ణా నీటియందు తమకు హక్కున్నదని, ఈ తాలూకాలు కరువు ప్రాంతాలని, వీటి అభివృద్ధికి కృష్ణానదిని ఉపయోగించాలని, ఇతర ప్రాజెక్టులను నిర్మించాలని, ప్రభుత్వమువారికి, రాజీవు ఖోస్లా కమిటీవారికి తెలుపుకోవాలి. ప్రతి గ్రామమునుంచి మహజర్లు పంపండి. ప్రజా నాయకులకు తమ ప్రతినిధులకు ప్రజా శ్రేయోభిలాషులకు ఈ ప్రాప్తులవల్ల తమకు ఉపయోగముండే విధముగా ప్రయత్నించవలసిందిగా వత్తిడిచేయాలి.

పులిచింతలకన్న ఎత్తులో నందికొండ రిజర్వాయరును హైదరాబాదు ప్రభుత్వము కట్టుకు ప్రయత్నిస్తుంది. ఈ రిజర్వాయరు దిగువ కృష్ణాడాము అనే పేరుతో వ్యవహరించబడుతుంది. ఈ రిజర్వాయరు దాదాపు 860 అడుగుల ఎత్తున నిర్మించబడుతుంది. ఇది పులిచింతి కొవలెనని కోరే వారికి కూడా కొంటూరు లెవల్సును బట్టి చూడ ఆ ప్రాంతానికి ఉపయోగిస్తుంది పై తాలూకాలకు కూడా చాలా ఉపయోగకారి. అందువల్ల ఈప్రజలు నందికొండ రిజర్వాయరు ద్వారా కృష్ణా జిల్లాఅన్నితాలూకాలకుఉపయోగించమని కోరవలసియున్నది. ఈ రిజర్వాయరు నిర్మాణానికి పులిచింతల ప్రాజెక్టు కొవలెనికోరే ప్రాంతీయులకు, కొర్తికనుకు వాంఛపరులకు ఉపయోగిస్తుంది. గనుక ఉభయులు దీనినే నిర్మించమని ఎందు కోరకూడదు? నందికొండవల్ల ఉపయోగములేని కన్నూలు, కడప, మొదలగు జిల్లాలోని ప్రాంతాలకు సిద్ధేశ్వరం రిజర్వాయరు నుండియే కృష్ణానీటని పారించాలని కోరవలయును.

ఆంధ్రులు, కృష్ణా రిజర్వాయరుల నిర్మాణములలో రాబోవు ఖోస్లా కమిటీవారికి భిన్నాభిప్రాయాలుగా తెలిపినంతలో, దాని ఫలితము ఎలా వుంటుందో అందరికి తెలుసును: కృష్ణా నదితీర ప్రజా సంక్షేమసంఘ కృష్ణా నదిలోను ప్రాంతాలన్నింటికి బాగ్యతి గలది గనుక, ప్రాజెక్టుల నిర్మాణ కృషి వరులను, ఆంధ్ర ప్రజానాయకులను, శాసనసభా సభ్యులను చేర్చి, ఏకాభిప్రాయానికి వచ్చువరకు చేయుట అవసరము. ఈ ప్రజల అభిప్రాయాలను కూడా పొందటం అవసరము. మద్రాసు హైదరాబాదు ప్రభుత్వములు రెండున్నూ, నందికొండ నిర్మించవలసి వుంటుంది గనుక తక్కువ వ్యయముతో, అధిక ఫలితాన్ని కలుగజేయునది కొట్టి నందికొండ రిజర్వాయరును కోరుట యుక్తము. దీని నే ప్రాంతీయ ప్రజలందరు అధిక సంఖ్యాకంగా బలపరచ గలరనుకుంటాను.

మనసు కలసిన మంగి

(5 వ పేజీ తరువాయి)

వుంటుంది. కలువలకులవంటి చక్కని నేత్రాలుగల మంగి కొక్కపారి చూచిందంటే చెప్పలేని వొక విధమైనఆకర్షణచే ఎటువంటి శిలాహృదయమైనా సరే మెత్తబడిపోయేది. శాకర్లు, చాకర్లు వున్నప్పటికి నడుంవంచి పనిచేస్తుంది. అన్నిరకాలవంటలు రుచికరంగ చేస్తుంది. ఎదురు సమాధానం చెప్పదు. కూట కూడ గట్టిగ వినిపించేటట్లు మాట్లాడదు. గర్వంగాని, అహంభావంగాని కనిపించనే కనిపించదు. పచ్చిన ముష్టివాడికి లేదనకుండా యేదోయిచ్చిపంపిస్తుంది. ఇటువంటి మెత్తని హృదయం మంగిది. ఆమె శాయింటకాలిడిగానే పాలు పొంగినట్లు పొంగుతుంది. బిళ్వర్యంఅనుకునేవాడ్ని. బిళ్వపత్రాలల్లా మంగిని చూడాలనే తహతహ తప్ప మరో బాధ ఏమీవుండేదికాదు. మంగి కనిపించినప్పుడల్లా చిరునవ్వు నవ్వేవాడ్ని. దానికి ప్రత్యుత్తరం ఆమె నేత్ర కిరణాలతో సహా చిన్న చిరునవ్వు. నా హృదయంలో ప్రత్యేకస్థానం ఏర్పరుచుకుంది. తల్లిదండ్రి మంగిబాల నిస్సహాయంగా చూసి చూసి-నా కాళ్లకు మురిసిపోయేది. టాయిలెట్ అయ్యే సమయంలో చప్పుడు కాకుండా పరిశీలించేవాడ్ని. భోజన సమయానికి పార్వతిమ్మ మామ్మసహా కోకతెంగు నడుముకు బిగించి అత్యుత్సాహంతో వడ్డనచేసేది. భోజనాల సమయంలో నెయ్యి వడ్డిస్తున్న ప్పుడు చూడాలినూనటన. చాలు చాలుఅంటేచాలదు చాలదని పొరుజాతి పుష్పాలను వొలకపోసినట్లు నవ్వును వొలకపోస్తు వడ్డించేది. ఒకసారి నా ఫోటోను యెవరూలేని గదిలో మంగి హృదయానికి హత్తుకుని ముద్దుపెట్టుకోవడం నా కంట్లారా చూచేను. అమాయకురాలు మంగిని ఆ సమయంలో ఎవరూ చూడలేదనే అనుకున్నది. నా ఆనందతరంగాలకు హద్దులేకపోయింది.

మా నయ్యపోయి అప్పుడే సంవత్సరంన్నర దాటింది. మా అమ్మ నాన్నగారు ఇచ్చిన వాగ్దానాన్ని చాలా పార్లు నెమరువేసేరు. సాహసించలేకపోయారు. మంగిని కోడలుగా అడగడానికి. పూట భత్యం తడుముకోవలసి వస్తుంది. గుట్టు తెలియని సంసారం మాది. హాయిగా, దర్జాగా వెళుతున్నామని సంఘం భ్రమిస్తుంది. మా హృదయాలు బ్రద్దలేసిపోతున్నాయి. కడుపులు ఏడుస్తున్నాయి. కళ్లు లోతుకు పోతున్నాయి. ముఖాలు డొక్కలు మాదిరిగా ముడుచుకుపోతున్నాయి. బెంగచేత మా అమ్మ మంచం పట్టింది. సంసారం ఎలా ఈదుకు వెళ్ళడమని పెళ్లికావలసిన ఆడపిల్ల లను చూచి వెక్కి వెక్కి గంటలతరబడి ఏడ్చేది.

"ఎప్పుడూ ఇలాగే వుంటా మా అమ్మా" అని ఓదార్చేవాడ్ని. కేవలం నన్ను చూచే మా అమ్మ జీవించివుందని చెప్పాలి. చదువుకుంటున్నాను. రెపో మాపో వుద్యోగంచేసి సంపారుకోటుపైకి జయపతాకాన్ని ఎగురవేస్తానని ఆశించింది. ప్రస్తుతంలో అన్నీ విషమ సమస్యలుగానే వున్నాయి. ఒడ్డు చేరకుండానే పడవ గాలివానలో చిక్కుకుంది. తుపాను చల్లారేకాలం తెలియుటలేదు. ఈసమయంలో కలిగివున్న వారిమంగిని ఏముఖం పెట్టుకుని వెళ్ళి అడుగుతాం. అడిగితే సుఖంగా వున్న మంగి మనస్సుకు దారిద్ర్యాన్ని వివాహంచెయ్యడమేనా? మంగి సుఖిస్తుందనే నమ్మకంతో వాగ్దానం తీసుకున్నవానిఆత్మకుశాంతికలుగుతుందా? ఈప్రశ్నలతో మా అందరితత్వాలు ఒక్క నిర్ణయానికి వచ్చాయి. "ఇప్పట్లో మంగిని అడగదలుచుకోకూడదని" పార్వతిమ్మ మొదలైనవారు మనదగ్గరకు రాలేదు. మంగి విషయంలో వారి అభిప్రాయాన్ని తెలియ పర్చకపోవడం కొంచెం ఆశ్చర్యంకలిగించింది మాకు. ఆమెకు ఇప్పట్లో పెళ్ళి చెయ్యదలుచుకోలేదేమో అనుకున్నామే కాని ఒక్కసారి మా నయ్య పోయిన దగ్గరనుండి వాళ్ళింటికి మాలో ఎవరూ వెళ్లలేదు.

మంగికివివాహమని శుభలేఖవచ్చింది. మాయింట్లో వాళ్ళం దరూ సంతోషించేము. మా మనస్సులు చాల తేలికపడ్డాయి. వివాహానికి హాజరు కావడంకోసం అప్పుడబ్బులతో నేనొక్కడనే కారు ఎక్కి వాళ్ళగుమ్మంలో దిగేను. వీధి అరుగుమీద నున్న పెండ్లి పెద్దలందరూ నాటక్కుటమారులు చూచి నిశ్చేష్టులవుతూ ఎవరి మట్టుకు వారే కుర్చీలు ఇవ్వబోయారు. నిమ్మదినిమ్మదిగా పలానావారి కుమారుడనని విని సంతోషించేరు. ఇంకా నేను వివాహం చేసుకోలేదనే విషయంపై చర్చలుకూడ జరిగేయి" అందుకు ఒక టే సమాధానం "కానీ తీసుకు రాలేనివాడికి వివాహమెందు" కని కట్నాలిస్తామన్నారు. ఆ పెళ్ళిలోనె ఆడపిల్లగలవారి సంపారాలు నిలబడి సుఖపడాలంటే చదువుకున్న వాళ్ళందరూ కట్నాలు కోరకుండా వాళ్ళవర్గంలో నచ్చిన బీదపిల్లను చేసుకుంటే దేశంలో అశాంతి అనేది ఒకవిధంగా తగ్గుతుంది. అందుచేత నేను కట్నాలు కోరదలుచుకోలేదు"న్నాను.

"మేము బలవంతంగా మీరు కోరకుండానే కట్నాలు యిస్తామయ్యా" అన్నారు.

"కానీ తీలేనివాడికి కట్నం కలకాలం వుంటుందని నమ్మకంఏమిటి? దీనితో పిల్లిద్దరూ ఎలా సుఖిస్తారనుకోవడం" అందుచేత ఇప్పట్లో నేను వివాహం చేసుకోనని" దానివల్ల కలిగే కీడు మేలులు పెండ్లయిపోయినవారి కష్టాలను వుదాహరణగ తీసుకుంటూ అమాఘంగా వినిపించిన ఉపన్యాసంతో వాళ్లందరూ నిర్ఘాంతపోయారు. భోజనాలకు లేవనున్నారు. సువర్ణ ఘంటూ మరి కైలేకలెత్తలేకపోయేడు.

కంకణ బిరుదాంకితులైన హరిదాసుగారితో సహా భోజనాలు చేసివస్తున్నాము.

"ఇల్లువాకిలి లేదని పిల్లనివ్వలేదురా" పట్టుపంచ బిగించుకుంటూ పెద్దల వెనకాలె వస్తుంటే పార్వతమ్మ నన్ను చూచి అన్నది. పార్వతిమ్మ ముక్కు ఎగబీల్చుతూ కన్నీరు కారుస్తూంటే పెండ్లికూతురు తల్లివచ్చి "ఆత్తయ్యగారు" అంటూ నన్ను చూచి పక్కకు తప్పుకుంది.

"ఎంతసేపయిందండి వచ్చి అన్నది.

"రెండుగంటలు రమారమి అయిందండి."

"వస్తానుండూ నాయనా" అంటూ పార్వతమ్మ కోడలు కూడా వెళ్ళిపోయింది.

"విజయంయాయెవహో" అని పాడుకుంటూ ప్రసూన తనగదిలో పిల్లవాడ్ని ఎత్తుకుని వెళ్లుతూంది.

"ఏం చేస్తూంటావురా" అని అడిగేడు నా గదిలోవున్న ఆ పెద్దమనిషి పుగాకు చుట్టుకుంటూను.

"ఇంతవరకూ కానీ సంపాదించలేని చదువు చదువుతున్నాను. ఈ సమాధానం అతనికి ఏ విధంగా తోచిందో తెలియదు. కాని చుట్టలుచుట్టుకోవడం మాని అదో మాదిరిగా చూచాడు. ప్రసూన పిల్లవాడ్ని ఎత్తుకుని నా గదిలోకి వయ్యారిబామవలె నడుచుకు వచ్చింది.

"ఎందుకొచ్చేవు" అని ప్రసూనను ఆదోమాదిరిగ అడిగేడు.

"తిమ్మడు ఏడుస్తున్నాడు తీసుకోవాన్న" అని అక్కడ దింపి వెళ్ళిపోయింది. నిజంగ తిమ్మడు ఏడవటమే లేదు. సమయానికి వాళ్ళ నాన్న వున్నాడని స్లేటు పిరాయించిందనుకున్నాను. ఆ మాటతో ఆయనగారి నోరుటక్కని కట్టుబడిపోయింది. ప్రసూన నాకు ఎదురుగా వున్న గదిలోకి వంపనలవె నడచిపోయింది.

పురోహితుడు ఆలస్యం అయిపోతూందని కేకలు వేస్తున్నాడు. భాజాభజంత్రీలు వుత్సాహంగ మోగుతున్నాయి. పెళ్ళి పెద్దలు హడావుడిగా తిరుగుతున్నారు. పిల్లలు పిచ్చికల్లాగ తుర్రు తుర్రుమని తిరుగుతున్నారు. వొకళ్ళొకళ్ళు గిల్లికయ్యాలు పెట్టుకుని కేరిమని ఏడుస్తున్నారు.

ఎక్కడిపిల్లలమ్మ అంటూ పిల్లలు కనని తెల్లి విసుక్కుంటుంది. పిల్లసుఖపడుతుందని భావించిన పెండ్లికుమారుడు ప్రక్కన పెండ్లికుమారుడు కూర్చొబెట్టేరు. మంత్రాలమధ్యలో మనసు కలసిన మంగి కన్నెతి ధైర్యం వహించింది. పెళ్ళి పెద్దలను చూచింది. ఎవరికోసం ఎందుకు చూస్తోందో ఎవరికి అర్థంకాలేదు. నాకూ అర్థంకాలేదు. పడిపడి వీలున్నప్పుడల్లా నలుమూలలా చూచింది. అందరూ జల్లుతూండగా నేను చల్లుతూన్న సమయంలో ఆ హడావిడిలో మంగి తన మీదపడే అక్షింతలను తట్టుకుంటూ ధైర్యంవహించి మరోప్రక్కకుచూడగానే చప్పున కనిపించిన నాముఖంలోకి జాలిగా చూచి తలవంచ